


quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




## కులగణనను పక్కాగా నిర్వహిస్తాం

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడి

7

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 52 | శనివారం 2 నవంబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## అంగుళం భూమిని వదులుకోం

సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం

ప్రపంచంలోనే అత్యాధునిక సైనిక జాబితాలో చేర్చుతున్నాం

సైనిక సిబ్బందితో దీపావళి జరుపుకున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, నవంబర్1: భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. “21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన” అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో గురువారం ఆయన దీపావళిని జరుపుకున్నారు. “నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు” అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా–భారత్ బలగాల

మిగతా 2లో..

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర?

కేటీఆర్ ప్రకటనపై మండిపడిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా...ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. ‘మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం చీధరించుకుంటున్నారు‘ అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్‌కుఉందా అని కూడా ప్రశ్నించారు. రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి ఈ ప్రకటనపై ఘాటుగానే స్పందిచింది. హైదరాబాద్ సింది.

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

గురుకుల విద్యార్థులకు దీపావళి కానుక

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు

మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో

మిగతా 2లో..



## త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ అవుట్

తెలంగాణకు కొత్త సీఎం రాబోతున్నాడు

బీజేఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం

మిగతా 2లో..

## రాష్ట్రంలో మారిన వాతావరణం.. ఒక్కసారిగా వర్షం

ఉత్తర తెలంగాణలో తీవ్రంగా నష్టపోయిన రైతులు



**హైదరాబాద్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో ఒక్కసారిగా వాతవరణం మారి భారీ వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారింది. దీంతో హైదరాబాద్ నగరంతోపాటు పలు జిల్లాలో ఉన్నట్టుండి వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కొండాపూర్, మాదాపూర్, అమీర్ పేట్, పంజాగుట్ట, మియాపూర్, ఖైరతాబాద్, లక్డీకపూల్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాతావరణ శాఖ చెప్పినట్లే.. మూడు రోజులపాటు వర్ష సూచనలో భాగంగా హైదరాబాద్ సిటీలో వర్షం పడుతుంది. సిటీ వ్యాప్తంగానే కాకుండా సిటీ శివార్లలోనూ జోరు వాన పడింది. దీపావళి తర్వాత రోజు వర్షంతో.. గాలిలో పొల్యూషన్ తగ్గిపోతుందని.. అంటున్నారు. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి మెదక్, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసిపోయింది. మరోవైపు కోత దశకు వచ్చిన పంటలు నీటమునిగిపోయాయి. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు వర్షం కారణంగా నష్టపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనకపోవడం వల్లే తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఊపందుకున్న ఐఫోన్ల విక్రయాలు

భారీగా పెరిగిన ఆదాయం..

భారత్‌లో మరో నాలుగు స్టోర్లు

యాపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్



**న్యూఢిల్లీ, నవంబర్1:** భారత్‌లో యాపిల్ ఐఫోన్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ముంబై, ఢిల్లీలో ఉన్న రెండు స్టోర్ల ద్వారా

మిగతా 2లో..



## రేపటి నుంచి వయనాడ్‌లో ప్రియాంక ప్రచారం

వెల్లడించిన కాంగ్రెస్ పార్టీ

**తిరువనంతపురం, నవంబర్1:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నవంబర్ 3 నుంచి వాయనాడ్ లోక్ సభ ఉపఎన్నికల ప్రచారం మొదలెట్టనున్నది. ఆమె వెంట ఆమె సోదరుడు రాహుల్ గాంధీ

మిగతా 2లో..

## అఘోరి శ్రీనివాస్ ఇంటి వద్ద బందోబస్తు



**మంచిర్యాల, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** గత కొన్ని రోజులుగా తెలంగాణలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ విషయం హాట్ టాపిక్‌గా మారింది. అఘోరిని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. బయట వ్యక్తులను గ్రామంలోకి పోలీసులు అనుమతించడం లేదు. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను అఘోరి అలియాస్ శ్రీనివాస్ తల్లిదండ్రులు కలిశారు. కొన్ని మీడియా సంస్థల వల్ల ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. తమ ఇంటి వైపు మీడియా

మిగతా 2లో..



## ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నిస్తే కేసులా?

మీ కేసులకు భయపడే ప్రసక్తి లేదు

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

2

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

శనివారం 2 నవంబర్ 2024

quicktodaynews.com



మొదటి పేజీ తరువాయి..

## అంగుళం భూమిని వదులుకోం

ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ అవుట్

మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని వారు తలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారని అన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ఊపందుకున్న ఐఫోన్ల విక్రయాలు

భారీగా ఆదాయం సమకూరుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీకి ఐఫోన్ విక్రయాల ద్వారా భారత్ నుంచి వస్తోన్న ఆదాయం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా ఐఫోన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే మరో నాలుగు స్టోర్లను ప్రారంభించనున్నట్లు సంస్థ సీఈవో టిమ్ కుక్ తాజాగా ప్రకటించారు. 'మొదటి త్రైమాసికంలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించాం. ఢిల్లీ, ముంబైలో ఈ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశాం. త్వరలోనే భారత్ కస్టమర్లకు నాలుగు కొత్త స్టోర్‌లను తీసుకురాబోతున్నాం' అని యాపిల్ సీసీవో వెల్లడించారు. కాగా, కొత్త స్టోర్లను ఏయే నగరాల్లో ప్రారంభిస్తారన్న విషయాన్ని మాత్రం టిమ్ కుక్ వెల్లడించలేదు. అయితే, పుణె, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో కొత్త స్టోర్లను నెలకొల్పనున్నట్లు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డియర్డ్రి ఓబ్రియాన్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం భారత్‌లో రెండు యాపిల్ స్టోర్లు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఒకటి ముంబైలోని బీకేసీలో ఉండగా.. మరొకటి ఢిల్లీలోని సాకేత్‌లో ఉంది. వీటిని 2023లో యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను యాపిల్ తాజాగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఐఫోన్ విక్రయాలు భారీగా పెరిగి ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు సీఈవో టిమ్ కుక్ ఈ సందర్భంగా తెలిపారు. కంపెనీ రెవెన్యూ గతంలో కంటే 6 శాతం పెరిగి 94.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.9 లక్షల కోట్లుకు చేరినట్లు తెలిపారు. 'యాపిల్ తాజా త్రైమాసిక ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారీగా ఐఫోన్ అమ్మకాలు జరిగాయి. యూఎస్, యూరప్, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా సహా పలు దేశాల్లో రికార్డు స్థాయిలో ఆదాయం అర్జించింది. ప్రత్యేకించి భారతదేశంలో యాపిల్ ఐఫోన్ సేల్స్ గరిష్ఠాలను చేరుకున్నాయి. భారత్ నుంచి వచ్చే ఆదాయం సరికొత్త రికార్డును నెలకొల్పింది' అని టిమ్ కుక్ వెల్లడించారు.

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## రేపటి నుంచి వయనాడ్‌లో ప్రియాంక ప్రచారం

కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ విషయాన్నికాంగ్రెస్ పార్టీ శుక్రవారం తెలిపింది. ప్రియాంక గాంధీకి ఇదే తొలి ఎన్నికల ప్రచారం. ఇదివరలో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేయలేదు. కాకపోతే ప్రచార సభలలో పాల్గొన్నారు. కాగా ఎల్ డిఎఫ్ అభ్యర్థి సత్యన్ మోకేరి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మాదిరిగానే ప్రియాంక గాంధీ కూడా వాయనాడ్ కు ఓ అతిథిలా వచ్చి వెళ్లిపోతుందన్నారు. బిజెపి అభ్యర్థి నవ్యా హరిదాస్ కూడా ప్రియాంక గాంధీ ఓ పండుగలా వచ్చి వెళ్లిపోయేదేనన్నారు.ఇదిలావుండగా సిపిఐ(ఎం) నుంచి దూరమైన నీలాంబుర్ స్వతంత్ర ఎంఎల్ఏ పి.వి.అన్వర్ ఇప్పటికే ప్రియాంకకు మద్దతును తెలిపారు. వాయనాడ్ నియోజకవర్గానికి ఓటింగ్ నవంబర్ 13న ఓటింగ్ జరుగనున్నది.

## అఘోరి శ్రీనివాస్ ఇంటి వద్ద బందోబస్తు

రాకుండా చూడాలని ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులు కోరారు. అఘోరి ఆత్మార్పణం చేసుకోకుండా చూడాలని ఎమ్మెల్యే పోలీసులకు సూచించారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అఘోరికి అవసరమైన భద్రత కలిపించాలని పోలీసులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు. సోషల్ మీడియాలో అఘోరి వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీంతో అఘోరి ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం కుశ్నపల్లిలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ గృహ నిర్బంధంలో ఉన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఆత్మార్పణం చేసుకుంటానని అఘోరి ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఉంచి పోలీసులు రెండంచెల బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నిస్తే కేసులా?



**మహబూబ్ నగర్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాను భయపడనని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసులతో తమను నియంత్రించలేరని అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమ నోరు మూయిస్తున్నారని ఫైర్ అయ్యారు. మంచి ప్రభుత్వం అంటే పేదల పక్షానా నిలబడాలని.. కానీ ఇక్కడ చెరువులు, నాలాల పేర్లు చెప్పి ఇళ్లను కూల్చివేస్తున్నారని.. ఇది ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. కూలగొట్టిన ఇంటి స్థానంలో పేదలకు తిరిగి కొత్త ఇళ్లు కట్టివ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసు నమోదైన వరద భాస్కర్ కుటుంబాన్ని తాము పలకరించడానికి వెళ్తే భాస్కర్ తల్లి కన్నీరు పెట్టిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తనను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని వరద భాస్కర్ తమకు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. వికలాంగుల ఇళ్లు కూల్చి వారిని రోడ్డుపై పడేశారని చెప్పారు. ఇప్పటికి ఇంకా చాలా ఇళ్లను కూలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భయపెడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో సరైన వైద్యం అందడం లేదని అన్నారు. పేదలకు సరైన వైద్యం అందలేదని మంచి హాస్పిటల్ నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆదేశాలు ఇచ్చానని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన హాస్పిటల్‌ను పూర్తి చేయడం ఇప్పటికి ప్రస్తుత ఎమ్మెల్యేకు సాధ్యం కావడం లేదని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజీలు కూడా తమ హయాంలోనే ఇక్కడికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. అసత్య ప్రచారాలతో తాము కాంగ్రెస్ నేతలను ఎన్నికల్లో ఓడించలేక పోయామని అన్నారు. న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తురని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్‌నగర్‌ను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారని అన్నారు. ఎవరూ చెప్పారని పోలీసులు తనపై కేసులు నమోదు చేశారో చెప్పాలని నిలదీశారు. తాను కేసులు పెడితే భయపడే రకం కాదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# కులగణనను పక్కాగా నిర్వహిస్తాం

### తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు

### కులం పేరు తప్పుగా నమోదు చేస్తే క్రిమినల్ కేసులు

### కులగణనను సాఫీగా సాగేలా అందరూ సహకరించాలి

### కేసీఆర్ హయాం నాటి సకలజనుల సర్వే ఏమయ్యిందో

### బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడి



కరీంనగర్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్): రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంగర్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిరంజన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. కానీ తాము అలాంటి తప్పు ముమ్మాటికి చేయమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. 'జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకొంటున్నాం. అది నిరూపించుకునేందుకు ఈ సర్వే కీలకం. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా మా దృష్టికి వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. కులగణన జరుగుతున్న సమయంలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. న్యాయస్థానం పట్ల గౌరవం ఉంది. కోర్టు సూచించినట్టే ముందుకు వెళ్తాం. న్యాయనిపుణల సలహా మేరకు ఈనెల 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తాం. ప్రజాభిప్రాయ సేకరణలో చాలా రకాల విజ్ఞప్తులు వస్తున్నాయి. కొన్ని కులాల పేర్లు ఎప్పుడూ విననివి కూడా మా దృష్టికి వస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అందరు సహకరించాలి. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్లు కూడా ఉన్నాయని నిరంజన్ తెలిపారు. కులగణన ద్వారా అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. కులగణన ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ జరిగేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ కమిషన్ ముందు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ప్రజలుకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే సరైన నివేదిక ఇవ్వకపోతే ఆ కులమే తీవ్రంగా నష్ట పోతుందని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. అలాగే కులగణన నేపథ్యంలో బీసీ కమిషన్‌కు ఆటంకాలు కలిగించ వద్దని ప్రజలకు తెలిపారు. ఈ అంశంపై కొందరు భవిష్యత్‌లో కోర్టుకు కూడా వెళ్లే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఎక్కడ తప్పు జరగకుండా.. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా జాగ్రత్త పడుతున్నామన్నారు. అయితే బీసీ కమిషన్ ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని ఆయన కుండ బద్దలు కొట్టారు.ఎవరికీ తాము భయపడమన్నారు. న్యాయస్థానాల పట్ల తమకు గౌరవం ఉందని చెప్పారు. న్యాయస్థానాల ఆదేశాలను తాము తప్పక పాటిస్తామని తెలిపారు. ఈ కులగణనతో బీసీలే కాదు.. ఎవరి లెక్క ఎంతో తెలిసి పోతుందన్నారు. ఇక సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ ఇంకా బీసీ కమిషన్‌కు చేరలేదన్నారు. వివిధ కులాలను వేరే గ్రూపుల్లోకి మార్చాలని పలువురు కోరుతున్నారని.. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి కులగణన చేపట్టనుంది. ఇది నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. అయితే కులగణనపై పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. నవంబర్ నెలాఖరుకు ఈ కులగణన పూర్తి చేసి.. స్థానిక సంస్థలకు వెళ్దామని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే.

## మోమోస్ మృతి కేసులో ఆరుగురి అరెస్ట్

### కల్తీ పదార్థాలే కారణమని గుర్తింపు

**హైదరాబాద్, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** మెమోస్ తిని ఓ గృహిణి చనిపోయిన కేసులో పోలీసులు ఆరుగురుని అరెస్టు చేశారు. హైదరాబాద్ చింతల్ బస్తీలో మెమోస్ తయారు చేస్తున్న అల్మాస్‌ను అరెస్టు చేశారు. అస్వస్థతకు కలుషితమైన మోమోస్ కారణమా.. లేక అందులో వినియోగించిన మయోనైస్ కారణమా అనేది నివేదిక వచ్చాక తెలుస్తుందని అధికారులు వివరించారు. మరోవైపు.. కలుషిత మోమోస్ కేసులో బంజారాహిల్స్ పోలీసులు మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరంతా ఢిల్లీ మోమోస్ నుంచి ఆహార పదార్థాలను కొనుగోలు చేసి.. సంతల్లో విక్రయిస్తుంటారని పోలీసులు వివరించారు. బీహార్ నుంచి వచ్చిన అల్మాస్.. చింతల బస్తీలో మెమోస్ తయారు చేస్తున్నాడు. మెమోస్ తయారీకి నాసిరకం పదార్థాలు వాడడంతో ప్రమాదం సంభవించిందని గుర్తించారు. నాసిరకంతో పాటు అపరిశుభ్రత విష పదార్థంగా మెమోస్ మారింది. బంజారా హిల్స్‌లో వారాంతపు సంతలో పెట్టిన మెమోస్‌ను రేష్మ బేగం అనే మహిళ తిన్న వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆసుపత్రికి తరలించే లోపే ఆమె చనిపోయింది. కలుషిత మోమోస్ కారణంగా రేష్మ మృతి చెందగా.. మరో 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు రోజుల క్రితం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 110 మోమోస్ తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి, తనిఖీ చేపట్టారు. అనుమతులు లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో మోమోస్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. పురుగులు పట్టిన మైదా పిండి, కాలం చెల్లిన ముడిపదార్థాలను మోమోస్ తయారీకి వినియోగిస్తున్నట్లు నిర్ధారించారు. కొన్ని తయారీ కేంద్రాల్లో అపరిశుభ్రత, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో వంటి పరిస్థితులను గుర్తించారు. 69 కేంద్రాల్లో మోమోస్ నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక.. సంబంధిత మోమోస్ తయారీ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ ఎస్.పంకజ వెల్లడించారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల, నవంబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ఎల్‌ఏసీ వద్ద స్వీట్లు పంచుకున్న సైనికులు

న్యూఢిల్లీ, నవంబర్1: దీపావళి సందర్భంగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి పలు సరిహద్దు పాయింట్ల వద్ద భారత, చైనా సైనికులు స్వీట్లు పంచుకున్నారు. తూర్పు లద్దాఖ్‌లోని దెప్సాంగ్, దేమ్‌చుక్ ప్రాంతాల నుంచి సైన్యాల ఉపసంహరణ ప్రక్రియ కొలిక్కి రావడం వల్ల గురువారం ఉదయం మిఠాయిలు అందించుకున్నారు. ఈ విషయాన్ని ఆర్మీ వర్గాలు తెలిపాయి.